For Private Circulation Only

సంపుటి 4,ప్రత్యేక సంచిక ఆగష్టు 2011

శ్రీ రామ చంద్ర మిషన్®

India ECHOES
ONE WORLD ONE HUMANITY

# జ్ఞాపకం ఉండిపోయే జన్మదినం





పూజ్య గురుదేవుల 85 వ జన్మదిన వేడుకలు భారతదేశం , తిరుప్పూర్ డైమండ్ జూబ్లీ పార్క్‌లో 2011 జూలై 23 – 25 తేదీలలో ఘనంగా జరపబడ్డాయి. ఈ వేడుకలలో మన ప్రియతమ గురుదేవులతో కలసి పాల్గొనడం అందరికీ ఎంతో ఆనందార్నాతిదాయకమైనది. మాస్టర్ జూలై 20 న తిరుప్పూర్‌కు చేరుకున్నారు. వారి కారు ఉత్సవ ప్రాంగణాన్ని సమీపిస్తుండగా అభ్యాసీలు తమ ప్రియతముని కళ్ళారా చూడడానికి నిశ్శబ్దంగా వేచి ఉండగా, అభ్యాసీల ఒక యువత బృందం గురుదేవులకు స్వాగతం పలుకుతూ ఒక గీతాన్ని ఆలపించారు. మాస్టర్ గారి కారు ఆగిన తరవాత పాటను పూర్తిగా ఆలకించి తరవాత కాటేజ్ లోనికి ప్రవేశించారు. 'వారి రాక' తో అక్కడ వాతావరణమంతటా వెనువెంటనే కలిగిన మార్పును ప్రతీ ఒక్కరూ అనుభూతి చెందారు.

మాస్టర్ గారు ప్రాంగణానికి వచ్చేసరికి అక్కడ వసతులన్నీ దాదాపుగా పూర్తయ్యి చివరి దశ పనులు మాత్రమూ మిగిలి ఉన్నాయి. మాస్టర్ గారు రాగానే వెంటనే వాలంటీర్లు అధిక సంఖ్యలో పాల్గొని, ప్రతీ ఒక్కరూ తమ తమ స్థానాలను చేపట్టి వివిధ నిర్వహణకార్యాలను సునాయాసంగా మొదలుపెట్టారు. మాస్టర్ క్యాంటీన్‌ను నిర్వహించే 'రుచి కేఫ్' ను ప్రారంభించి ప్రాంగణమంతటా తిరిగి పనులను పర్యవేక్షించారు.

## భారీ ఏర్పాట్లు

200,000 చదరపు అడుగుల విస్తృతమైన మెడిటేషన్ హాల్ ను ఏర్పాటు చేసి, హాలును 100 మంది వలంటీర్ల సహకారంతో 1,500 కేజీల పువ్వులతో అలంకరించారు. మెడిటేషన్ హాల్కు సంభందించిన వేదికను సిద్ధం చేయడం , మంచి నీటి సరఫరా, శుభ్రం చేయడం, అలంకరణ, ఆడియో – వీడియో, సెక్యూరిటీ, గోల్డెన్ బుక్ మొదలైన వివిధ పనులలో దాదాపుగా 400 వాలంటీర్లు పాల్గొన్నారు. ఇటువంటి భారీ స్దాయి కార్యక్రమం కేవలం మన గురుదేవుల దివ్య పరివేక్షణలో పూర్తి సమైక్యత, సహకారాల నడుమ మాత్రమే జరగగలదు. 22 ఉదయం సత్సంగంతో మాస్టర్ గారు ధ్యాన మందిరాన్ని ప్రారంభించి అలానే ఉత్సవం అన్ని రోజులూ ఉదయం సత్సంగాన్ని వారే నిర్వహించారు.










ఫోటో గ్యాలరీ , యూత్ ఎవేర్నెస్ బూత్ లు (YAB) అందరినీ విపరీతంగా ఆకర్షించాయి. యూత్ ఎవేర్ నెస్ బూత్ లో సహజ మార్గ యువత పాల్గొనే వివిధ కార్యక్రమాలను ప్రదర్శించి వాటిని వివరించడం జరిగింది. మరొక ఆకర్షణ చిల్డ్రన్స్ సెంటర్. పిల్లల కొరకు ఒక ప్రత్యేక శిబిరాన్ని భారీగా నిర్మించారు. అన్ని వయస్సుల పిల్లలు చురుకుగా పాల్గొనేందుకు వీలుగా విభిన్న ఆట పాటలు, హస్త కళలను ఏర్పాటు చేసారు. ముంబైలో ప్రత్యేకంగా రాసి రికార్డ్ చేసిన ఒక పాటను సుమారు 2000 మంది పిల్లలకు నేర్పించారు. ఉత్సవ సమయంలో మాస్టర్ గారు వీక్షించే విధంగా పిల్లలందరూ పాడడాన్ని ప్రత్యక్ష ప్రసారాన్ని గావించారు. ప్రపంచం నలుమూలల నుండి వచ్చిన పిల్లలు ఒకే స్వరంతో పాడడాన్ని వింటుంటే అత్యంతద్భుతం అనిపించింది.



## సంఖ్యలోనూ, వసతుల్లోనూ గణనీయమైన పెరుగుదల

ఉత్సవంలో పాల్గొన్న అభ్యాసీల సంఖ్య అపరిమేయంగా ఉంది. ఈ ఉత్సవంలో పాల్గొన్న అభ్యాసీల సంఖ్య పిల్లలతో కలిపి సుమారు 48,000 కు చేరింది. ఇప్పటి వరకూ అభ్యాసీలు ఇంత సంఖ్యలో పాల్గొనడం ఇదే ప్రథమం. దాదాపు 200 టెంట్లు అభ్యాసీల వసతికి ఏర్పాటు చేయడమైనది. దీనికి జత చేరుస్తూ, ప్రత్యేక వసతి గల' ఆరామ్ డార్మ్స్' ను నిర్ణీత రుసుముతో కొద్ది సంఖ్యలో ఏర్పాటు చేయడమైనది.



పెద్ద మొత్తంలో అభ్యాసీలు సమావేశానికి ఆవశ్యకమైన వివిధ కార్యనిర్వాహక రంగాలను నడిపించడానికి వలంటీర్ల ప్రయత్నం ఎంత అవసరమయ్యి ఉంటుందో ఎవరైనా ఊహించగలరు. రవాణా, వసతి, మరియూ రిజిష్ట్రేషన్ బృందాల నడుమ గల సహకారం అత్యంత క్లిష్టమైనది ఎందుకంటే ప్రాంగణానికి అనేక ప్రాంతాల నుండి బస్సులు చేరుకునే కొద్దీ, వాలంటీర్లు ప్రభావవంతంగా సరళమైన విధానాన్ని అభ్యాసీలు పాటించేటట్లుగా చూసారు. వాలంటీర్ బృందాలకు మొబైల్ బృందం వారు ఆహారాన్ని, మంచి నీటిని నిర్ణీత సమయానుసారం వారెక్కడ పని చేస్తుంటే అక్కడకు వారికి అందచేస్తూ ఉన్నారు.




















ఉత్సవ సమయాన విడుదలైన ప్రచురణలు అన్నింటితో సహా, అన్ని భాషలలోని పుస్తకాలను అమ్మకాలకు సిద్ధంగా బుక్ స్టోర్ను అన్ని సౌకర్యాలతో ఏర్పాటు చేసారు.

100 మంది అభ్యాసీలు వరసగా నిలబడి చపాతీలను చేయడం చూడడం అద్భుతమనిపించింది. అభ్యాసీలకు ఉదయం బ్రంచ్, సాయంత్రం హై టీ ను కిచెన్ అందచేసింది.

ఆంబులెన్స్, అత్యవసర సదుపాయాలతో తక్షణం అందుబాటులో ఉండే విధంగా చక్కటి ఏర్పాట్లతో ఒక మెడికల్ సెంటర్ను ఏర్పాటు చేసారు. ఒక పెద్ద RO ప్లాంట్ను ఏర్పాటు చేసి గంటకు 10,000 లీటర్ల RO నీటీని త్రాగు నీటికి సిద్దం చేశారు. ప్రభావంతమైన వాలంటీర్ల బృందం వారు టాయ్లెట్లను ఎప్పటికప్పుడూ శుభ్రపరుస్తూ వాడుకకు అనువుగా ఉంచేవారు. వైద్య సిబ్బంది తమ వైద్య సేవలను తక్కువగా అందించాలనే ఉద్దేశ్యంతో ప్రధాన వంటశాల యందు క్యాంటీన్ నందు అవసరమైన ఆరోగ్యసంభదిత జాగ్రత్తలను ముందుగానే తీసుకోవడమైనది.

## ఒక నూతన క్రమశిక్షణ ప్రారంభం

జూలై 23 న సెలబ్రేషన్ కమిటీ చైర్మన్, సోదరులు హర్షవర్ధన్ గుప్తా ఉదయం సత్సంగం అనంతరం స్వాగతోపన్యాసం ఇచ్చారు. ఉత్సవాలకు తిరుపూర్ను వేదికగా ఎంపిక చేసినందుకు మాస్టర్ గారికి తన కృతజ్ఞతను తెలిపారు. ముందుగా ఏర్పాట్ల నిమ్మితమై దేశం నలుమూలల నుండి వచ్చిన అధిక సంఖ్యలోని వాలంటీర్లకు తన ధన్యవాదాలను తెలిపారు. మాస్టర్ గారు తన సర్వస్వాన్ని ప్రాణాహుతి రూపంలో సిట్టింగ్ ద్వారా మనకందచేస్తారనే సత్యాన్ని సోదరులు గుప్తా స్పష్టీకరించారు. మాస్టార్ కాటేజ్ లో ఉండగా అభ్యాసీలైన మనము వారిని కలత పెట్టకూడదని అన్నారు.











మాస్టర్ గారు ఈ భండారా కు ఇచ్చిన సందేశం " ప్రేమలో క్రమశిక్షణ" ను సూచిస్తూ వారి మనస్సును వత్తిడులకు దూరంగా ఉంచడానికి అవసరమయ్యే విశ్రాంతిని దృష్టిలో ఉంచుకుని అభ్యాసీలందరనూ అభ్యర్థించడమైనది. అందుకు అభ్యాసీల నుండి వచ్చిన ప్రతిస్పందన అనుకూలంగా ఉండడంతో మాస్టర్గారు తన కార్యాన్ని నిర్వర్తించడానికి ,సత్సంగాల నడుమ సమయంలో విశ్రాంతిని తీసుకోవడానికి తగిన సమయం వారికి లభించింది.

ఉదయం 11.30 గంటలకు " ప్రేమలో క్రమశిక్షణ " ఉత్సవ అంశాన్ని ఆధారంగా తీసుకుని సోదరులు చక్రపాణి మొదటగా ఇంగ్లీషులో తరవాత తమిళంలో స్ఫూర్తిదాయకమైన ఉపన్యాసాన్ని ఇచ్చారు. ఓడ సముద్రంలో కొంత దూరం వెళ్ళిన తరవాత బార్నకల్స్ ( ఓడ అడుగు బాగాన్ని పట్టుకుని ఉండే ఒక జల జంతువు ) ఓడ వేగాన్ని తగ్గించడంతో, ఓడను మరలా ఒడ్డుకు తీసుకు వచ్చి నియమానుసారం శుభ్రపరుస్తూ ఉండడాన్ని చెపుతూ అభ్యాసీలు కూడా అదే రీతిలో సంవత్సరం పొడుగునా పోగుచేసుకున్న స్థూల్యతను మాస్టర్ గారు ఉత్సవ సమయంలో శుభ్రపరచి తిరిగి వారి వారి స్థానాలకు పంపుతారని పోల్చి చెప్పారు. 23 సాయంకాలం అనేక సెంటర్ ల అభ్యాసీలు పాటలు, నృత్యాలతో కూడిన వివిధ కార్యక్రమాలను ప్రదర్శించారు.


## జన్మదినం

24 వ తేది ఉదయం మాస్టర్ గారు ధ్యాన మందిరానికి రావడానికి ముందుగా సరోవర్ (సరస్సు) వద్దకు వెళ్ళారు, ఉత్సవ ప్రాంగణంలో ముఖ్య నీటి వసతి అదే. సరస్సు నిండుగా ఉండటాన్ని మాస్టరు గారు గమనించి, " ఈ నీరు సరిపోతుందా? లేక వర్షం అవసరమౌతుందా? " అని సరదాగా అడిగారు. తరవాత మాస్టరు గారు ధ్యానమందిరంలోకి ప్రవేశించారు. వారు ప్రవేశించే సమయంలో వయోలిన్ తో పుట్టినరోజు పాటను వాయించగా, అభ్యాసీలందరూ ఆ పాటని గానం చేశారు. ధ్యానమందిరమంతా అభ్యాసీలతో నిండి ఉండడాన్ని చూసి, " ఈ హాలు కూడా సరస్సులాగా నిండుగా ఉంది " అని అన్నారు. ఉత్సవం జరిగిన మూడు రోజులలో మాస్టరు గారు ఇరవై ఎనిమిది వివాహాలు జరిపించారు. జులై 24 వ తేదీన సోదరి రంజనా మెహతా మరియు సోదరుడు గురుప్రీత్ లు హృదయ పూర్వకంగా ఆలపించిన భజనలు అందరి హృదయాలను స్పందింపచేసాయి. చాలామంది కన్నీళ్ళపర్యంతమయ్యారు. తదనంతరం మాస్టరు గారు ఉపన్యసించారు.

సో. పి. ఆర్. కృష్ణ జులై 24 వ తేదీన నాల్గవ తేది సాయంత్రం సత్సంగం నిర్వహించారు. సత్సంగం జరిగే సమయంలో మేఘాలు కమ్ముకుని మెల్లగా ఉరమడం ప్రారంభించాయి. సత్సంగం ముగిసిన వెంటనే ఒక్కసారిగా కుండపోతగా వాన కురిసింది. సత్సంగం అనంతరం సో. జయంతి కుమరేశన్ వీణ వాయించారు. సి సి టి వి వసతి ద్వారా మాస్టరు గారు తమ కాటేజీ నుండే ఈ కార్యక్రమాన్ని వీక్షించారు. అది చాలా అద్భుతమైన కార్యక్రమం. తన్మయత్వంతో ఏకాగ్రతతో దాదాపు రెండు గంటల పాటూ శ్రోతలను ఈ కార్యక్రమం కట్టి పడవేసింది.











అభ్యాసీలను వ్యక్తిగతంగా కలవడం మాస్టరు గారికి ఎంత కష్టమో మనము అర్థం చేసుకోవచ్చు. అయినప్పటికీ, మాస్టరు తన సమయాన్ని, వివిధ అభ్యాసీ బృందాలను కలవడానికి వెచ్చించారు. ఆఫ్రికా, నేపాల్, శ్రీలంక, అమెరికా, యూరప్ మొ. దేశాల నుండి వచ్చిన అభ్యాసీలందరినీ కలిసారు. ఒక సమావేశంలో, మాస్టరు గారు మాట్లాడుతూ, అభ్యాసీలు తమ మీద తాము పనిచేసుకోవడం, అలాగే ఇతరులపై పని చేయడం ఎంతో ముఖ్యమని అప్పుడే ఇలాంటి సమావేశాలు ఉండాలని అన్నారు. అప్పుడే ఇటువంటి సమావేశాలు అర్థవంతమవుతాయి అంటూ, వారందరినీ పనిచేయమని ప్రోత్సహిస్తూ తిరిగి మరలా కలవాలని సూచించారు.



## సరైన ముగింపు

ముగింపు సత్సంగాన్ని జులై 25 న మాస్టరు గారు నిర్వహించారు. అనంతరం సోదరి నీహారిక మాస్టరు గారిని స్తుతిస్తూ హిందీలో ఆలపించిన కవితలు అందరినీ అలరించాయి. హృదయాంతరాళాలనుండి వచ్చిన ఆ కవితలలో ఇమిడిన మాస్టరు పట్ల ప్రేమను అందరూ అనుభూతి చెందారు. ఉత్సవ ముఖ్యాంశమైన " ప్రేమలో క్రమశిక్షణ " అనే అంశంపై సో. పి.ఆర్. కృష్ణ చెప్పిన అంశాలు అందరినీ హత్తుకున్నాయి. ఈ అంశాన్ని ఉత్సవం అంతటా అభ్యాసీలందరూ అనుసరించారనీ, మన ప్రవర్తన ద్వారా మాస్టరు గారు ఎంతో సంతోషించారనీ తెలిపారు. మన జీవితాలలోని మూడు అతి ప్రధానమైన సమస్యలను వారు ప్రస్తావించారు – దురభిమానం, అపేక్షించడం, నిర్ధారణకు వచ్చేయడం. ఈ మూడింటికీ గల ముఖ్యకారణం, అహం. మాస్టరు గారు ఈ స్థితికి రావడానికి కారణం విధేయతే అని వారు స్వయంగా తెలిపిన అంశాన్ని కృష్ణ ప్రస్తావించారు. ఈ ప్రసంగంతో ఉత్సవం ముగింపుకు వచ్చింది, కానీ ఈ ఉత్సవం మన హృదయాల్లో మిగిల్చిన ప్రబలమైన అనుభూతి మాత్రం ఎప్పటికీ అలాగే ఉండిపోతుంది.







## మాస్టర్ ప్రసంగంలోని కొన్ని అంశాలు – జూలై 24



..."గురువు అనుగ్రహంతో ప్రతీ క్షణమూ ఒక నూతన ఉదయంగా ఉంటుందని ఇప్పుడే గురుప్రీత్ పాడాడు. మన ఉదయాలు కనీసం నూతన ఉదయాలుగా ఉన్నాయా? లేక ప్రతీ మార్నింగూ మనకు మౌర్నింగేనా (అంటే సంతాపమేనా)? నేను నిద్రలేస్తున్నది ఎందుకు? నేనీ రోజు ఏమి చేయబోతున్నాను? ఎన్నో సంవత్సరాల సమస్యలు, బహుశా ఎన్నో జన్మల సమస్యలు మరి నేనింకా పరిష్కరించనే లేదు, ఇలా ఉండగా, ఈ ఉదయం ఏ విధంగా నాకు భిన్నంగా ఉండబోతోంది? మళ్ళీ నేను కూర్చొని ఏడుస్తూ, "నన్ను ఈ పరిస్థితుల్లో ఎందుకుంచావు తండ్రీ" అంటూ ఆ భగవంతుడికి మొర పెట్టుకోవల్సిందేనా.


...మనలో ఎంత మంది మనకు మనమే చేసుకోటం తప్ప, మరెవరికైనా ఏమైనా చేయడం జరుగుతోందా? మనం ఇప్పటికీ మన యిళ్ళల్లో ఊడ్చిన ధూళిని వీధిలో పారవేయట్లేదా? మనం ఇప్పటికీ మన పసివాళ్ళని రహదారి పక్కన మలవిసర్జన కోసం కూర్చోపెట్టడం లేదా? మనం ఇంకా ఇప్పటికీ కూడా, వీథుల్లో సిగరెట్టు ముక్కలు పారేయడం, చిత్తు కాగితాలు పారేయడం, ఉమ్మివేయడం, చేయట్లేదా? పైగా మనం పచ్చని వాతావరణం గురించి మాట్లాడుతూ ఉంటాం. మనం చెట్లు నరకడం లేదా? మనం నదులను కలుషితం చేయడం లేదా? మీకు తెలుసా, వేదాల్లో కొన్ని భాగాల్లో, మంచి మనిషి అనేవాడు వాతావరణాన్ని సంరక్షించుకోవాలని, వృక్షాలను కొట్టకూడదని, వాటిని ఆరాధించాలనీ ఉంది. ఎందుకంటే వృక్షాలు లేకపోతే మనకు ప్రాణవాయువు ఉండదు, వాతావరణం శుభ్రపడటం అంటూ జరుగదు. చెట్లనేవి పొయ్యిలో పెట్టుకోటానికి కాదు, వాతావరణాన్ని శుభ్రపరచటానికి ఉన్నాయి, వాతావరణాన్ని మనం మన శ్వాస ద్వారా కార్బన్–డై–ఆక్సైడ్ విడిచి పెట్టిన ప్రతీసారీ, కలుషితం చేస్తున్నాం, ఆ అనవసరమైన వాయువును ఆవలకు నెట్టివేసి దాన్ని శుభ్రపరచటానికే ఈ చెట్లు. మనమే కాలుష్యానికి కర్తలం, అయినా మనం "పరిణామ క్రమంలో" శిఖరాగ్రంలో ఉన్నాం అనుకుంటాం, పెద్ద–పెద్ద ఉపన్యాసాలిస్తాం. మనిషి శిఖరంలో కాదు ఉన్నది, ఈ పరిణామ క్రమంలో అథోగతికి పెడుతున్నాడు.



...నేను సూచించదలచుకున్నది, చూపించదలచుకున్నదీ ఏమిటంటే, ఈ పరిస్థితులన్నిటికీ, మనలో ప్రతీ ఒక్కరమూ కారణం, అన్న విషయాన్ని మీ దృష్టిలోకి తీసుకురావడమే. అందులోనూ, పవిత్ర భూమి అని చెప్పుకునే మన భూమి మీద, ఏ భూమి మీద గంగ ప్రవహిస్తోందో, జిస్ దేశ్ మే గంగా బెహతీ హై, ఏ భూమి నుండి వేదాలు పుట్టాయో, ఇలా చాలా చాలా చెప్పుకుంటాం. మనం ఎన్నో చెప్పుకుంటూంటాం. కనీసం ఈ సాంప్రదాయాన్ని సజీవంగా ఉంచటానికి, మన వైపు నుండి, ఈ సిద్ధాంతాలకు అనుకూలంగా, మానవ జీవితానికి అవసరమైనవాటిని దృష్టిలో పెట్టుకుని, మన వంతుగా ఏమైనా చేస్తున్నామా? కరుణ, దయ, ప్రేమ, పంచుకోటం, ఇతరులను దోపిడీ చేయకుండా ఉండటం, కేవలం మనకోసమే మనం పని చేసుకోడం గాకుండగా ఇతరుల కోసం పని చేయడం ఇవన్నీ మనలో ఉండాలి. నిజానికి ఆధ్యాత్మికత, నిన్ను నువ్వు మరచిపోవాలి అని బోధిస్తుంది. మీరు ఇతరులకు ఏమి చేస్తారో అదే చివరికి, మీ వద్దకు మళ్ళీ తిరిగి వస్తుంది. చివరికి అంటే తరువాతి యుగంలో వస్తుందని కాదు. ఎందుకంటే అన్ని ప్రాచీన శాస్త్రాలూ, అన్నీ కూడా చెప్పేదేమిటంటే, మీరు చేసే ప్రతీదీ, మీరు ఆలోచించే ప్రతీదీ కూడా విశ్వం అంతా తిరిగి, తిరిగి మీ వద్దకే చేరుతుంది. మీరు ద్వేషిస్తే, ద్వేషమే తిరిగి మీ వద్దకి వస్తుంది. ప్రేమిస్తే, ప్రేమే మీ వద్దకు తిరిగి వస్తుంది. మీరు ఏది ఇస్తే అదే మీ వద్దకి తిరిగి వస్తుంది. కాని మనం ఏం చేస్తున్నాం? ఎప్పుడూ తీసుకోడం, తీసుకోడం, తీసుకోడం.

...రాయి రాయే అని ఒక నానుడి ఉంది. దాన్ని తన్నండి, పారవేయండి, మరేమైనా మీకిష్టమొచ్చినది చేయండి. కాని దాన్ని దేవాలయంలో పెడితే మాత్రం దానికి మనం సేవకులమైపోతాం. కాబట్టి మీ రాళ్ళని ఎక్కడ పెడుతున్నారో, డబ్బును ఎక్కడ పెడుతున్నారో, మీ భక్తిని ఎక్కడ ఉంచుతున్నారో, అన్నిటిల్లోనూ జాగరూకతతో వ్యవహరించండి. జాగ్రత్తగా ఉండండి, ప్రపంచం ఇప్పటికే చాలా ప్రమాదకరంగా ఉంది, మరి రేపటి ప్రపంచం, ఒక అయిదేళ్ళ తరువాత ఎలా ఉండబోతోంది? మీ పిల్లలు అయిదేళ్ళు పెద్దవాళ్ళైపోతారు, మీ మనుమలు మరో అయిదేళ్ళవాళ్ళు పెద్దగా అవుతారు, పిల్లలుగా ఉన్నవాళ్ళు యువకులవుతారు, ఇప్పుడు మీరు ముసలి వయస్సును ఎదుర్కొంటారు, కాని ఈ ప్రపంచం ఈరోజు ఇలా ఉండటానికి కారణం నేనే, అనే నిజం చెప్పగల ధైర్యం మీకుండదు. కనీసం నువ్వు అలా ఉండకు అని కొడుకుతో అంటారు. మనం మాత్రం ఏమీ చెయ్యం. కాబట్టి మనలో చాలా మందికి ఆధ్యాత్మికత అనేది వ్యర్థంగా జరిగిపోతుంది. మనం ఇక్కడికి సెలవులు గడపటానికి, మంచి సంగీతం ఆస్వాదించడానికి, మంచి ఆహారాన్ని ఆనందించటానికి వస్తాం. మనలో ఎంత మంది నిజమైన సాధకులున్నారు?

...సత్యం అనేది ఒక ఔషధం, అది చేదుగా ఉంటుంది, దానిని తీయని పొరతో కప్పలేం, ఎందుకంటే అలా చేయడంలో అర్థం లేదు గనుక. కాబట్టి చాలా చేదుగా ఉండే సత్యాన్ని ఎదుర్కోటానికి సిద్ధంగా ఉండండి, అది మీలోపల నుండే వస్తుంది. మీరు సాయంకాలం నిర్మలీకరణ చేసుకునేప్పుడు మిమ్మల్ని మీరు చూసుకుంటున్నారా? మీరు రాత్రి పడుకునే ముందు ప్రార్థన చేస్తూ, బాబూజీ అన్నదాని గురించి ఆలోచిస్తున్నారా, "మళ్ళీ అవే పొరపాట్లు పదే పదే చేయకుండా తీర్మానించుకోండి" అన్న విషయాన్ని. మనం ఆ పని చేస్తున్నామా? లేక మనం కేవలం, "ఓ మాస్టర్! నీవే మానవ జీవితానికి యదార్థ లక్ష్యము.." అంటూ మొక్కుబడిగా చేస్తున్నామా? ఇది నవ్వాల్సిన విషయం కాదు, అలా కనిపించినా కూడా. ఇది చచ్చేంత గంభీరంగా తీసుకోవలసిన విషయం."

# నూతన ప్రచురణలు



మాస్టర్ అనేక పుస్తకాలను, సీడీలను విడుదల చేసారు, వాటిల్లో కొన్నిటి పట్టిక ఇక్కడ పొందుపరచడమైనది.

**టేల్స్ ఆఫ్ వండర్ I**

తమిళం, తెలుగు, హిందీ

**కంప్లీట్ వర్క్స్ ఆఫ్ రామచంద్ర**

వాల్యూమ్ 1 హిందీ


**పై స్పిరిచువాలిటీ**

ఇంగ్లీషు, హిందీ, తెలుగు, తమిళం, గుజరాతీ, కన్నడ, మరాఠీ, నేపాలీ, జర్మన్, ఇటాలియన్, పోర్చ్యుగీస్, స్పెనిష్


**డాన్ మెమరీ లేన్**
రెండవ ప్రచురణ




**అండర్‌స్టాండింగ్ స్పిరిచువాలిటీ**
( 5 డి.వీ.డీల సెట్)




**ప్రిఫెక్ట్స్ డి.వి.డీస్ సెట్ వాల్యూమ్ 2**
(నాన్ కార్పస్)






ఇన్నర్ రిఫ్లెక్షన్స్ – వాల్యూమ్ – హిందీ, 1
టాక్స్ ఫర్ రిఫ్లెక్షన్ ఆఫ్టర్ సత్సంగ్




గురు అండ్ ది గోల్
తమిళం, తెలుగు, కన్నడం, మళయాళం, మరాట్ఃఇ, గుజరాతి




రెలిజియన్ అండ్ స్పిరిచ్యువాలిటీ
తమిళం





యూత్ వాల్యూమ్ – 1
ఇటాలియన్





రియాలిటీ అట్ డాన్
మళయాళం





హార్ట్‌స్పీక్ 2009
స్పానిష్




హార్ట్‌స్పీక్ 2007
హిందీ




హార్ట్‌స్పీక్ 2002 వాల్యూమ్ 1
ఇంగ్లీష్




టేల్స్ ఆఫ్ వండర్ II
ఇంగ్లీషు